తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు | నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి | కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్
సోమవారం
28 జూలై 2025
పేజీలు : 08



## కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకట స్వామికి అర్చకులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం

చెన్నూర్, జూలై 27 (జనంసాక్షి) : హైదరాబాదులోని కర్మన్ ఘాట్ లో హనుమంతుడి దేవాలయంలో వివేక్ వెంకటస్వామి దంపతులకు పూర్ణకుంభంతో అర్చకులు ఘన స్వాగతం పలికారు. అర్చకులు శాస్త్రోక్తంతో పూజలు నిర్వహించగా వెంకటస్వామి సరోజ దంపతులు మనసారా మొక్కులు చెల్లించి తీర్థ ప్రసాదాలు తీసుకున్నారు. అనంతరం దంపతులు కర్మన్ ఘాటులోని మైసమ్మ తల్లి గుడి కి వెళ్లి అమ్మవారిని దర్శించుకున్నారు బోనాల జాతర సందర్భంగా బోనం ఎత్తుకొని అమ్మవారికి సమర్పించి రాష్ట్ర ప్రజలసుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో చల్లంగా చూడాలని వేడుకొన్నారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు, మహిళా సంఘాల నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచంలోనే అతిపెద్ద ప్రాజెక్టు కాళేశ్వరం

- కావాలనే కాంగ్రెస్ దుష్ప్రచారం చేసింది..
- పిల్లర్లు కుంగిన ఘటనలో వారి కుట్ర ఉండొచ్చు..
- రాష్ట్రంలోని హాస్టళ్లలో పిల్లల సంక్షేమం కొరవడింది..
- ఫుడ్ పాయిజన్‌లు పెరిగిపోయాయి..
- బీఆర్ఎస్ పాలనలో ప్రజలకు సౌకర్యాలు దగ్గర చేశాం..
- ఇకనుండి సమన్వయంతో ముందుకెళ్దాం..
- స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా ఎగుర వేద్దాం..
- భవిష్యత్తులో రాష్ట్ర రాజకీయాలను శాసించే స్థాయిలో బీఆర్ఎస్ ఉంటుంది..
- మాజీమంత్రి కేటీ రామారావు..
- జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పర్యటన..



వార్త మెయిన్ 12లో

## కేటీఆర్‌కు ఘన స్వాగతం పలికిన గండ్ర దంపతులు

శాయంపేట ,జూలై 27 (జనం సాక్షి) : బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు , స్థానిక సంస్థల ఎన్నికలకు సమాయత్తం చేయడానికి భూపాలపల్లి నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల మధ్యకు వచ్చిన సందర్భంలో మాందారి పేట జాతీయ రహదారి పైన భూపాలపల్లి మాజీ శాసనసభ్యులు గండ్ర వెంకటరమణా రెడ్డి మరియు వరంగల్ జిల్లా మాజీ జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తిరుపతిరెడ్డి, మండల అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి, వంగాల నారాయణరెడ్డి, ధైనం పెళ్లి సుమన్ , రాజేందర్, మోహన్, అమ్మ అశోక్, శ్రవణ్ కుమార్ , నర్ర రాజు, మండలనాయకులు ,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## బోనమెత్తిన కవిత!

### పాత ముగ్దుంపురంలో పోచమ్మ గుడి ఆలయ ప్రాంగణ ప్రారంభోత్సవం



చెన్నారావుపేట, జూలై 27 (జనం సాక్షి): జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పోచమ్మ బోనమెత్తారు. చెన్నారావుపేట మండలంలోని పాత ముగ్దుంపురం గ్రామంలో వేములపల్లి మొగిలి మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రావణ మాసం పోచమ్మ బోనాల సందర్భంగా ఇదే గ్రామానికి చెందిన ఫౌండేషన్ చైర్మన్ వేములపల్లి రాజు నూతనంగా నిర్మాణం చేపట్టిన పోచమ్మ గుడి ఆలయ ప్రాంగణాన్ని ఆదివారం ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభోత్సవం చేశారు. గ్రామంలోని మహిళలు పెద్ద ఎత్తున బోనాలు, కోలాటాలతో డీజే చప్పుల్ల నడుమ నృత్యాలు చేసుకుంటూ ఆమెకు ఘన స్వాగతం పలికారు.అనంతరం పోచమ్మ ఆలయం వద్ద మొక్కను నాటారు. తదనంతరం పోచమ్మ బోనాన్ని ఎత్తుకొని ఆలయం చుట్టూ తిరిగారు. పోచమ్మ ఆలయంలోకి వెళ్లి అమ్మవారికి నైవేద్యాన్ని సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేములపల్లి రాజు తన తండ్రి వేములపల్లి మొగిలి జ్ఞాపకార్థకంగా మెమోరియల్ ఫౌండేషన్ ను ఏర్పాటు చేసి గ్రామంలోని పోచమ్మ గుడి ఆలయం ఆవరణలో ప్రాంగణాన్ని నిర్మించడం అభినందనీయమన్నారు. గ్రామంలో పుట్టి పెరిగినందుకు ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం చాలా గర్వించదగ్గ విషయమని ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఉపసర్పంచ్ ననుమాస కరుణాకర్, తూటి శ్రీనివాస్, వరంగంటి సంతోష్, చెవ్వ రాజేంద్రప్రసాద్, దొంతి సంతోష్, సంకటి రాజేంద్రప్రసాద్, పిట్టల కుమారస్వామి, నాంపల్లి సంపత్, ఇజ్జగిరి రాజు, గ్రామ మహిళలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ విద్య

- జిల్లాలోనే అత్యధిక విద్యార్థులు
- అన్నింటా మొదటి స్థానంలో మస్కాపూర్ విద్యార్థులు
- పీఎం శ్రీ పథకానికి ఎంపికైన మస్కాపూర్ పాఠశాల




ఖానాపూర్ జూలై 27 (జనం సాక్షి) : ఆంగ్ల మాధ్యమంలో కార్పొరేట్ స్థాయిలో విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి ప్రభుత్వ పాఠశాలలో ఒక ప్రత్యేక గుర్తింపు సాధించిన పాఠశాలలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోనే ప్రథమ స్థానాన్ని సంపాదించుకుంది మండలంలోని మస్కాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల. జిల్లాలోనే అత్యధిక విద్యార్థులతో వెలజిల్లుతున్న మస్కాపూర్ పాఠశాలలో విద్యార్థులు అన్నింటిలో జిల్లా స్థాయి గుర్తింపులతో దూసుకుపోతున్నారు.

వార్త మెయిన్ 7లో

## బొగత జలపాతం సందర్శన నిలుపుదల

- ప్రజలు ఎవ్వరు కూడా ప్రాజెక్టులు, చెరువుల దగ్గరకు వెళ్ళవద్దు
- పర్యాటకులు సహకరించాలి : ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్



వార్త మెయిన్ 7లో

# వైద్య శిబిరం విజయవంతం



**బెల్లంపల్లి, జులై 27, (జనంసాక్షి):** బెల్లంపల్లి మండలం చంద్రవెల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆదివారం శ్రీ అన్నపూర్ణ సమేత సోమేశ్వర స్వామి ఆలయ కార్యవర్గ సభ్యుల సహకారంతో కరీంనగర్ ప్రముఖ వైద్య సంస్థ రెనే మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్యులచే వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య శిబిరంలో వైద్య పరీక్షలు, రక్త పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. వైద్య శిబిరంలో గుండె సంబంధిత నిపుణులు, వెన్నుపూస నిపుణులు, ఎముకల నిపుణులు, కంటి నిపుణులు, స్త్రీ వైద్య నిపుణులు పాల్గొని వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈసీజీ, టుడీఎకో, జిఆర్బీఎస్ లాంటి పరీక్షలు చేశారు. వైద్య శిబిరంలో చంద్రవెల్లి పరిసర ప్రాంతాలకు చెందిన సుమారు 500 మందికి వివిధ వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించిన రెనే వైద్య సంస్థల చైర్మన్, ప్రొఫెసర్ బంగారు స్వామిని ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రెనే ఆసుపత్రి గుండె నిపుణుడు దినకర్, మెడికల్ సూపరింటెండెంట్, పలమానలజిస్ట్ రవీంద్ర చారి, గైనకాలజిస్ట్ ఫరనాజ్, ఆర్థోపెడిషన్ విశాల్ సింగ్, సోమేశ్వర స్వామి ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# సంబురాలకు తరలిన మహిళలు



**బెల్లంపల్లి, జులై 27, (జనంసాక్షి):** మహిళా శక్తి సంబురాలకు బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండలం నుంచి భారీగా మహిళలు తరలి వెళ్లారు. బెల్లంపల్లి పట్టణంలోని ఆర్పీ గార్డెన్ లో ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆధ్వర్యంలో చేపట్టిన మహిళా శక్తి సంబరాలకు నెన్నెల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గట్టు మల్లేష్, గొల్లపల్లి మాజీ ఎంపీటీసీ బొమ్మెన హరీష్ గౌడ్ ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల మహిళలు తరలి వెళ్లారు. ఈకార్యక్రమంలో ఐకేపీ సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా దర్శకుడు వంశీ జన్మదిన వేడుకలు



**ఖానాపూర్ జూలై 27 (జనంసాక్షి):** సినీ దర్శకుడు పైడిపల్లి వంశీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆదివారం వంశీ జన్మదినాన్ని పురస్కరించుకొని అభిమానులు పట్టణంలోని తెలంగాణ తల్లి చౌరస్తా వద్ద కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో షేక్ జహీరుద్దీన్, బీసీ రమేష్, షికారి రమేష్, రాజేశ్వర్, రంజిత్ రావు, రాజేంద్రప్రసాద్, ఉన్నారు.

# మానసికోల్లాసానికి జిమ్ దోహదం

- డీసీపీ రాజమహేంద్ర నాయక్



**పాలకుర్తి, జూలై 27(జనంసాక్షి):** దేహధారుడ్యానికి, మానసికోల్లాసానికి జిమ్ దోహదపడుతుందని జనగాం డీసీపీ రాజమహేంద్ర నాయక్ తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలోని దేవస్థానం ఆర్చిగేట్ ఎదురుగా జిమ్ సెంటర్ను డీసీపీ రాజమహేంద్ర నాయక్ సందర్శించి ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడారు. యువకులకు జిమ్ అనేక రకాలుగా ఉపయోగ పడుతుందన్నారు. మానసికోల్లాసం కలుగుతుం దని, దీంతో సంపూర్ణ ఆరో గ్య వంతులుగా తయారవుతారని పేర్కొన్నారు. జిమ్ చేయడం వల్ల దేహం లోని బాగాలు దృడంగా తయారవు తాయని అన్నారు. ఆయన వెంట సీఐ జానకీరాంరెడ్డి, ఎస్సై దూలం పవన్ కుమార్. ఉన్నారు.

# విద్యార్థులు ప్రతిభను చాటి విజయాలవైపు పయనించాలి

**నిర్మల్ బ్యూరో, జులై 27,(జనంసాక్షి):** వివిధ రకాల పరీక్షలలో ప్రతిభను చాటి ఘనవిజయాల వైపు పయనించాలని దీక్ష కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్ వెంకట్ రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని తిరుమల గార్డెన్లో అట్టహాసంగా వేడుకగా నిర్వహించారు. దీక్ష జూనియర్ కళాశాల ఆరంభం కార్యక్రమ ప్రారంభో త్సవానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ విద్యార్థులు తరగతి గదిలో నేర్చుకున్న విషయాలను ఎప్పటికప్పుడు సాధన చేసి వివిధ స్థాయిలలో నిర్వహింపబడేటువంటి వివిధ రకాల పరీక్షలలో ప్రతిభను చాటి ఘనవిజయాల వైపు పయనించాలని కోరారు. మన దేశ విద్యా విధానానికి ప్రపంచంలో ఎనలేని ఆదరణ ఉన్నదని కావున ప్రతి ఒక్కరూ చదువు మార్గాన్ని ఎంపిక చేసుకొని అత్యుత్తమ జీవితాన్ని పొందాలని సూచించారు. ఇటీవల




కాలంలో చాలామంది విద్యార్థులు అద్భుతమైన ప్రణాళికలతో సాధించి ఉన్నత విద్యా సంస్థల్లో సీట్లను సాధించ బోతున్నారని అందుకు సహకరిస్తున్న తల్లిదండ్రులకు అధ్యా పకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి పలు సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి.శ్రీవర్ధన్ మ్యాజిక్ షో ప్రదర్శన అలరించింది. ఇంటర్మీడి యట్ పరీక్షలలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులతో పాటు వారి తల్లితండ్రులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్ట ర్లు ప్రమోద్ రావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు

## ప్రధాని డిమాండ్లతో కూడిన గోడపత్రిక ఆవిష్కరణ




**భూపాలపల్లి, జూలై 27 (జనంసాక్షి):** బిఎంఎస్ ఆధ్వర్యంలో ప్రధాన డిమాండ్లతో కూడిన గోడపత్రికను భూపాలపల్లి పట్టణంలోని బిఎంఎస్ కార్యాలయంలో బిఎంఎస్ వైస్ ప్రెసిడెంట్ సురేందర్ ముఖ్యఅతిథిగా హాజరై గోడపత్రిక ను ఆవిష్కరించి మాట్లాడుతూ.. రెగ్యులర్ ఉద్యోగుల సంఖ్య పెంచి కనీసం 50% ఉత్పత్తి రెగ్యులర్ ఉద్యోగులచేత జరగాలి అని కాంట్రాక్ట్ కార్మికులకు హెచ్పిసి వేతనాలు, సీఎం పిఎఫ్ ఖాతాలు, వైద్యం, క్వార్టర్లు కల్పించాలి, బొగ్గు సంస్థల్లో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు ఏర్పాటు చేయాలి,సీఎం పిఎఫ్ వ్యవస్థను పూర్తిగా ఆన్లైన్ చేసి పెన్షన్ సమస్యలు పరిష్కరించాలి, అదేవిధంగా తెలంగాణ ప్రభుత్వం ?39,661.57 కోట్ల బకాయిలు వెంటనే చెల్లించాలి, చట్టబద్ధ బొగ్గు గనుల సేఫ్టీ/భద్రతా చర్యలు అమలు చేయాలి. కాలుష్య నియంత్రణ చర్యలు తీసుకోవాలి, సింగరేణి , కోల్ ఇండియాలలో యూనియన్ వెరిఫికేషన్ ఒకే విధానంలో జరపాలని, అపెక్స్ జెసిసి, వెల్ఫేర్, సేఫ్టీ కమిటీల సమావేశాలు నియమితంగా జరగాలని, సింగరేణి కార్మికుల ఇళ్ల పథకం, పెర్క్స్పై ఐటి రీయింబర్స్మెంట్ అమలు చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ కార్యదర్శి రేణిగుంట్ల మల్లేష్, కేంద్ర కమిటీ సభ్యులు పొన్నాల మల్లేష్, కోశాధికారి రఘుపతి రెడ్డి , బ్రాంచ్ నాయకులు తాండ్ర మొగిలి, పిట్ కార్యద ర్శులు రాజు, అడప రాజు , అసిస్టెంట్ ఫిట్ శీలం రాజు, సమ్మయ్య పాల్గొన్నారు.

## పెద్ద వంగర ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా కుమ్మరి రామ్మూర్తి



**పెద్దవంగర జులై 27(జనంసాక్షి):** ప్రెస్ క్లబ్ అధ్యక్షుని ఏకగ్రీవంగా ఎంపిక ఆదివారం మండలంలోని సాయి గార్డెన్లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. పలు అంశాలపై చర్చించిన విలేకరులు పాత మండల కమిటీని రద్దుచేసి నూతన ప్రెస్ క్లబ్ కమిటీని గౌరవ అధ్యక్షుడు పల్లపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.. పెద్దవంగర ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా కుమ్మరి రామ్మూర్తి, ఉపాధ్యక్షుడిగా రాయారపు రాజు, ప్రధాన కార్యదర్శిగా తులసి వేణు, కోశాధికారిగా జలగం శ్రీనివాస్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు కుమ్మరి రామ్మూర్తి మాట్లాడుతూ.. జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తానని, జర్నలిస్టులందరికీ ఇందిరమ్మ ఇల్లు వచ్చేలా కృషి చేస్తానన్నారు. మిత్రుల సహకారంతో కలంతో పత్రికా రంగానికి మంచి పేరు తీసుక వస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు గుల్లపల్లి సదానందం, పానుగోతు బాలాజీ, కందుల శ్రీశైలం, సుధా గాని యాకన్న, గంగారపు మధు, చింతల ఐలయ్య, మల్లేష్ పాల్గొన్నారు.

# ప్రజావాణి కార్యక్రమం రద్దు

**ములుగు ప్రతినిధి, జులై 27(జనంసాక్షి):** జిల్లా కలెక్టరేట్లో సోమవారం (28/07/2025)రోజున నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో భారీ వర్షాలు, వరద నిర్వహణ పై ప్రత్యేక అధికారి ఎఫ్సిడిఎ కమిషనర్ కె శశంకాఐఏఎస్ పర్యటన సోమవారం ములుగు జిల్లాలో ఉన్నందున, ఐటిడిఏ, ఏటూరునాగారం సమావేశ మందిరంలో ఉన్నత అధికారులతో సమీక్ష సమావేశం సందర్భంగా, ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు పేర్కొన్నారు.వచ్చే సోమవారం జిల్లా కలెక్టరేట్లో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు కలెక్టర్ ఆ ప్రకటనలో వెల్లడించారు.

## మురుగు నీటిని వీలైనంతవరకు తీసివేయాలి

- వ్యవసాయ జిల్లా అధికారి బాబు



**భూపాలపల్లి, జూలై 27 (జనంసాక్షి):** భారీ వర్షాలు కురిసిన ప్రాంతాలలో పొలం నుండి మురుగు నీటిని వీలైనంత వరకూ త్వరగా పొలం నుండి తీయవలెను. రానున్న రెండు రోజులలో తేలికపాటి నుండి ఓ మోస్తరు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున పంట పొలాల్లో పురుగు కలుపు మందుల పిచికారీ, పై పాటు ఎరువులను అంధించటం మరియు పంట పెట్టుకోవడం తాత్కాలికంగా వాయిదా వేయాలి. భారీ వర్షాల సూచన ఉన్నందున మురుగు నీటి కాలువలను ఏర్పాటు చేసుకోవాలి. ఉరుములు మెరుపులతో కూడిన అధిక వర్ష సూచనలు ఉన్నందున రైతులు విద్యుత్ స్తంభాలు, విద్యుత్ తీగలు చెరువులు, నీటి కుంటలకు దూరంగా ఉండవలెను. రైతుల చెట్ల కింద నిలబడరాదు మేకలు గొర్రెలు పశువులను కూడా చెట్ల కింద ఉంచరాదు. ప్రస్తుతం కురిసిన వర్షాలను ఉపయోగించుకున్న రైతులు పచ్చిరొట్టు పంటలను భూమిలో కలియదున్ని దమ్ము చేసుకోవడం ప్రారంభించుకోవాలి. దుమ్ము చేసుకున్న సమయంలో ఒక 50 కిలోల సింగిల్ సూపర్ పాస్ఫేట్ వేసినట్టయితే అది తొందరగా కుల్లడానికి అవకాశం ఉంటుంది కావున రైతు సోదరులు గమనించగలరు. వ్యవసాయ అధికారి బాబు ప్రకటన లో తెలియజేశారు.

## వంద పడకల ఆసుపత్రిలో రక్తదాన శిబిరం



**భూపాలపల్లి, జూలై 27 (జనంసాక్షి):** వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదాన శిబిరం ఆత్మీయత సేవా సొసైటి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. జిల్లా కేంద్రంలోని 100 పడకల ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లోనీ రక్తదాన శిబిరాన్ని ఆసుపత్రి రెసిడెన్సీ మెడికల్ ఆఫీసర్ ప్రారంభించగా , ఈ రక్త దాన శిబిరం కి 55 మంది దాతలు స్వయంగా వచ్చి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆత్మీయత సేవా సొసైటి అధ్యక్షులు బయ్యన మహేందర్ మాట్లాడుతూ. దాతలందరికి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు. ఆసుపత్రి ఆర్ఎంఓ ఆత్మీయత సేవా సొసైటి అధ్యక్షులు బయ్యన మహేందర్కి బ్లడ్ క్యాంప్ పెట్టి 55 యూనిట్లు రక్తం దానం చేయించినందుకు ప్రశంస పత్ర ం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మీయత సేవా సొసైటి ప్రధానకార్య దర్శి క్రాంతికుమార్ , ఉపాధ్యక్షులు పఠాన్ షాకీర్ , పైండ్ల తిరుపతి, కోశాధికారి బండి శ్రీనివాస్ , సహాయ కార్యదర్శి పాదం కుమారస్వామి, మురుకుంట్ల రమేష్ , కార్యనిర్వాహక సభ్యులు కర్రే శ్రీనివాస్ , మహేష్, ఆసుపత్రి రక్త నిది ఇంచార్జి శ్రీకాంత్ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# విలువలతో కూడిన జర్నలిజం మాత్రమే చేయాలి

• తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి






**వరంగల్ ప్రతినిధి, జులై 27 (జనంసాక్షి):** పాత్రికేయులు సామాజిక బాధ్యతతో విలువలతో కూడిన జర్నలిజాన్ని మాత్రమే చేయాలని తద్వార సమాజంలో ప్రజల ఆదరణ పొందుతామని తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆదివారం వరంగల్ పట్టణంలోని ఉర్స్ కరీమాబాద్ తాళ్ల పద్మావతి ఇంటర్నేషనల్ స్కూల్లో తెలంగాణ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం వరంగల్ జిల్లా ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులకు రెండు రోజులపాటు నిర్వహిస్తున్న శిక్షణ తరగతుల కార్యక్రమానికి శ్రీనివాస్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి "నైతిక నియమాలు - మీడియా చట్టాలు" అనే అంశంపై మాట్లాడుతూ మీడియా అకాడమీ నిర్వహిస్తున్న పాత్రికేయుల శిక్షణ తరగతుల వల్ల మరింత జ్ఞానాన్ని పెంచుకునే అవకాశం ఉంటుందని అన్నారు.వార్తల సేకరణలో సామాజిక ప్రభావం వంటి అంశాలు పూర్తిగా కొత్త రూపం దాల్చాయని తెలిపారు. ప్రస్తుతం డిజిటల్ మీడియా రంగంలో వేగంగా వార్తల సేకరణ సులభం అవుతుందని అన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా జర్నలిస్టులకు కావలసిన శిక్షణ ఇవ్వడానికి మీడియా అకాడమీ అన్ని చర్యలను చేపట్టి శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామన్నారు .పాత్రికేయులు నైతిక విలువలు కాపాడుకోవడంతోపాటు పారదర్శకతతో కూడిన వార్తలను ప్రచురించినప్పుడే ప్రజల్లో పాత్రికేయులపై గౌరవం పెరుగు తుందన్నారు. జర్నలిస్టులు నైతిక ప్రమాణాలు పాటించాలని అన్నారు. ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆవిర్భావం, వర్కింగ్ జర్నలిస్ట్.. నాన్ వర్కింగ్ జర్నలిస్ట్ తదితర అంశాలపై ఆయన విపులంగా తెలియజేశారు. భవిష్యత్తులో పత్రిక నిర్వహణలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రధాన పాత్ర పోషించ బోతుం దని, తదనుగుణంగా రాబోవు కాలంలో జర్నలిస్టులకు టెక్నాలజీ, ఫ్యాక్ట్ చెక్ వంటి టెక్నికల్ అంశాలతో కూడిన తరగతులను మీడియా అకాడమీ తరఫున నిర్వహిస్తామని అన్నారు.ప్రముఖ సంపాదకులు కే శ్రీనివాస్ మాట్లాడు తూ తెలంగాణ జర్నలిజం గతం, వర్తమానం, భవిష్యత్తు- మీడియా , ధోరణు లు ఆధునిక యుగంలో మీడియాలో వస్తున్న మార్పుల గురించి వివరించారు. సోషల్ మీడియా యూట్యూబ్ లో వస్తున్న వార్తలు క్షణాల్లో ప్రజల్లో వెళ్తున్నాయని తెలిపారు.సీనియర్ జర్నలిస్ట్, బ్యూరో ఆఫ్ నెట్వర్క్ వెలుగు ఇంచార్జ్ చిల్ల మల్లేశం భాష, తప్పొప్పులు, దిద్దుబాట్లపై జర్నలిస్టులకు కూలంకషంగా వివరించారు.ఆయా రిపోర్టర్లు వార్తలను డెస్క్ కు పంపించే సమయంలో వాడుక భాషలో మాత్రమే వార్తలను పంపాలని, అవసరంలేని సాహిత్య పదజాలం, అర్థం కాని తెలుగు పదాలను వార్తలలో ఉపయోగించకూడదని అన్నారు.సీనియర్ జర్నలిస్ట్ దిలీప్ రెడ్డి సమాచార హక్కు చట్టం 2005 గురించి సమగ్రంగా వివరించి జర్నలిస్టుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో మీడియా అకాడమీ కార్యదర్శి వెంకటేశ్వర రావు,మేనేజర్, శైలేష్ రెడ్డి, టియుడబ్ల్యూజే (ఐజెయు) అధ్యక్షులు శ్రీరామ్ రామ్ చందర్ ప్రధాన కార్యదర్శి మట్టదుర్గా ప్రసాద్ తాళ్ళ పద్మావతి విద్యాసంస్థల డైరెక్టర్ డా.వరుణ్,డిపిఆర్ఓ ఆయుబ్ అలీ, పాత్రికేయులు పాల్గొన్నారు.

# స్థానికసంస్థల ఎన్నికల్లో ఆదివాసి ఎరుకలకు ప్రాధాన్యత కల్పించాలి



**కాళేశ్వరం,జులై 27(జనంసాక్షి):** త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆదివాసి ఎరుకలకు అధిక ప్రాధాన్యత కల్పించాలని తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లోకిని రాజు డిమాండ్ చేశారు. ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర కార్యాలయంలో ఉన్నత స్థాయి రాష్ట్ర కమిటీ సమావేశం జరిగింది .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా ఆదివాసి ఎరుకలు ఆర్థికంగా ,సామాజికంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందక చాలా వెనకబడి ఉన్నారని ప్రభుత్వానికి గుర్తు చేశారు .రాబోయే స్థానిక ఎన్నికలలో సర్పంచి వార్డు మెంబర్లకు, మున్సిపాలిటీ వార్డు కౌన్సిలర్లుగా ఎరుకల వారికి ప్రాధాన్యత కల్పించాలని అన్ని రాజకీయ పార్టీ లకు విజ్ఞప్తి చేశారు. రాజ్యాంగం అమలైన రోజు నుండి ఈరోజు వరకు లంబా డ, కోయ గోండు తెగలకు మాత్రమే అన్ని రాజకీయ పార్టీలు రాజకీయ అవకాశాలు ఇస్తున్నారని తద్వారా రాజకీయంగా అభివృద్ధి చెందుతున్నారని గుర్తు చేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తెలంగాణ వ్యాప్తంగా ఉన్న ఆదివాసి ఎరుకల జీవన స్థితిగతులను, దృష్టిలో పెట్టుకొని రాబోయే స్థానిక ఎన్నికలలో ప్రత్యేక ప్రాధా న్యత కల్పించాలని తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర కమిటీ తరఫున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవికుమార్, రాష్ట్ర కోశాధికారి వనం రమేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు కేతిరి రాజశేఖర్, నల్గొండ జిల్లా అధ్యక్షుడు కూరాకుల విజయ కుమార్, హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మాన్పాటి రమేష్, మంచిర్యాల జిల్లా అధ్యక్షులు దుగ్యాల బాపు, నాగర్ కర్నూలు జిల్లా అధ్యక్షులు మల్లేశం, భూపాల్ పల్లి జిల్లా ఉపాధ్యక్షులు దుగ్యాల రాము పాల్గొన్నారు.

# కాళేశ్వరంలో శ్రావణమాస శోభ



**కాళేశ్వరం , జులై 27(జనంసాక్షి):** పవిత్ర పుణ్యక్షేత్రం కాళేశ్వరంలో శ్రావణమాస సందడి నెలకొంది. శ్రావణమాసం ఆదివారం సెలవు రోజు కావడంతో వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన భక్తులు పవిత్ర త్రివేణి సంగమంలో స్నానమాచరించి శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి వారలను దర్శించుకున్నారు. భక్తుల రాకతో గోదావరి పరిసరాలు కిటకిటలాడాయి. గోదావరికి వరద ఉధృతి ఎక్కువగా ఉండడంతో వరద ప్రవాహం పుష్కర ఘాటు మెట్లను ఆనుకొని ప్రవహిస్తూ ఉండడంతో పోలీసులు భద్రతా చర్యలు చేపట్టారు. గోదావరి నుంచి ఆలయం వరకు భక్తుల వాహనాలతో ట్రాఫిక్ జాం ఏర్పడింది. దర్శనానికి వచ్చిన భక్తులు క్యూలైన్ల ద్వారా ఆలయంలోకి ప్రవేశించి స్వామివారి దర్శనం చేసుకున్నారు. శుభానంద దేవి పార్వతి ఆలయంలో భక్తులు కుంకుమ పూజలు నిర్వహించారు. ఆలయంలో అభిషేకానికి ఇంతకుముందు 1000 రూపాయలు మరియు 300 రూపాయల టికెట్లు ఉండేవి. అయితే ఆలయ అధికారులు 300 రూపాయలు అభిషేకం టికెట్ తొలగించి వెయ్యి రూపాయలు టికెట్ తో అభిషేక పూజలు నిర్వహింపచేస్తున్నారు. దీనిపై భక్తులు తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు. వెయ్యి రూపాయలు చెల్లించి అభిషేకం టికెట్ తీసుకున్న కూడా గర్భగుడిలో ఎక్కువసేపు అభిషేకం నిర్వహించడం లేదని భక్తుల రద్దీ ఉందని త్వర త్వరగా పంపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆదివారం సెలవు రోజు అయిన అభిషేకం రుసుము ఎక్కువగా ఉండడంతో దాదాపు 35 నుంచి 40 వరకు అభిషేకాలు మాత్రమే జరిగాయి. అలాగే శ్రావణమాసం, కార్తీక మాసంలో నిర్వహించే పత్రి పూజల రుసుమును 6000 రూపాయల నుండి 8000 రూపాయలకు పెంచడం పట్ల కూడా భక్తులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నా రు. ఆలయానికి వచ్చే తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని , ఆలయం ఎదుట వేసిన మార్బుల్స్ వల్ల భక్తులు జారి పడుతున్నారని , వర్షం నుంచి తలదాచు కోవడానికి ఆలయ పరిసరాల్లో షెడ్లు కూడా లేవని అసహనం వ్యక్తం చేస్తున్నారు.

# స్థానిక సంస్థల్లో బిజెపి విజయకేతనం ఎగురవేయాలి



**చిట్యాల జులై 27 (జనంసాక్షి):** స్థానిక సంస్థల్లో బిజెపి విజయకేతనం ఎగరవేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, క్రమశిక్షణ కమిటీ వైస్ చైర్మన్ నాగపురి రాజమౌళి గౌడ్ అన్నారు. ఈ మేరకు ఆదివారం బిజెపి మండల అధ్యక్షులు బుర్ర వెంకటేష్ గౌడ్ అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ,క్రమశిక్షణ కమిటీ వైస్ చైర్మన్ నాగపురి రాజమౌళి గౌడ్ పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క బీజేపీ కార్యకర్త స్థానిక సంస్థ ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా కృషి చేయాలని తెలిపారు. మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ యొక్క అభివృద్ధి ఫలాలను ప్రజల్లోకి వెళ్లి వివరిస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చినటువంటి అనేక సంక్షేమ పథకాలను వివరించాలని పలు సలహాలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు చెక్క నరసయ్య, తీగల జగ్గయ్య, సుద్దాల వెంకట రాజ వీరు, గొర్రె శశి, గుండ సురేష్ , మందల మొగిలి, మైదం శ్రీకాంత్, శ్రీహరి ,సదానందం, గుర్రపు రవి, కంచ కుమారస్వామి, కత్తుల ఐలయ్య, అనుపమ మహేష్, గోపగాని స్వామి, మార్త అశోక్, అశోక్ చారి, కధం రాజు, వల్లాల ప్రవీణ్, బుర్రి తిరుపతి, కచ్చు కుమార్, రాయిని శ్రీనివాస్, గోపగాని రాజు, కంసారాపూ ప్రభాకర్ , చిన్నవేని సంపత్ ,వివేక్,రాకేష్ పాల్గొన్నారు.

# మత్స్యకార్మిక సంఘం జిల్లా కమిటి ఎన్నిక

• అధ్యక్షుడుగా చంద్రబాబు, కార్యదర్శిగా రమేష్




**పాలకుర్తి, జులై 27(జనంసాక్షి):** మత్స్యకారులు, మత్స కార్మిక సంఘం జనగాం జిల్లా నూతన కమిటి ఆదివారం పాలకుర్తి మండల కేంద్రంలో ఎన్నికైంది. పాలకుర్తికి చెందిన మాజీ ఉప సర్పంచ్ తరాల చంద్రబాబు నూతన జిల్లా అధ్యక్షుడుగా ఎన్నిక కగా, స్టేషనఘన్పూర్ మండలం ఇప్పగూడెంకు చెందిన మునిగెల రమేష్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైనట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లెల్లెల బాలకృష్ణ తెలిపారు. జిల్లా ఉపాధ్యక్షులుగా వడపెల్లి రాజు, చొప్పరి బిక్షపతి, కూరాకుల శ్రీనివాస్, కాట కృష్ణ, సహాయ కార్యదరులుగా నాయిని రామస్వామి, పిట్టల స్వరూప, దండు కుమార్, కండ్లకోల్ల కిషన్, దుస్సరి నాగరాజు ఎన్నికయ్యారు. జిల్లా కోశాధికారిగా లింగనబోయిన రాజు, కమిటి సభ్యులుగా గోనెల వెంకన్న, చింతల శ్రీనివాస్, ఊదరి కవిత, అన్నెపు రమేష్, నీరటి సోమయ్య, బండి సంజీవులు, బోళ్ల రాఘవులు ఎన్నికైనట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చంద్రబా బు, రమేష్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంతో పాటు ప్రతి మండలానికో చేపల మార్కెట్లు నిర్మించాలని డిమాండ్ చేశారు.మహిళా సొసైటీలకు రూ. 10 లక్షలు రుణ సౌకర్యం కల్పించాలని కోరారు. మత్స్యకార్మికులు ప్రమాదావశాత్తు మృతి చెందితే రూ. 10 లక్షలు, సహజ మరణానికి రూ. 5 లక్షలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# భాస్కర్ కుటుంబానికి ఆర్థికసాయం చేసిన పదవ తరగతి స్నేహితులు



**స్టేషన్ ఘన్పూర్, జులై 27(జనంసాక్షి):** మండలంలోని కొత్తపల్లి గ్రామంలో గీతాకార్మికుడు మోడం భాస్కర్ గౌడ్ ఇటీవల అనారోగ్యంతో ఆసుపత్రి లో చికిత్స పొందుతూ మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న భాస్కర్ తో తాటికొండ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి వరకు చదువుకున్న 2002 - 03 బ్యాచ్ కు చెందిన తోటి స్నేహితులు శనివారం కొత్తపెల్లి గ్రామంలో గల మోడం భాస్కర్ గౌడ్ కుటుంబాన్ని పరామర్శించి, చిన్ననాటి మిత్రులు, క్లాస్మేట్స్ అందరూ కలిసి మృతుడి భార్య అయినా మోడం భావనకు 18 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. భాస్కర్ కుటుంబ సభ్యులు, చిన్ననాటి మిత్రులు,స్నేహితులు పాల్గొన్నారు.

## మండలంలో హెల్తు అండ్ న్యూట్రిషన్ అవగాహన కార్యక్రమం



**పర్వతగిరి జూలై 26 (జనంసాక్షి):** మండల కేంద్రంలో జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా వరంగల్ జిల్లా లో రూపొందించిన స్ఫూర్తి కార్యక్రమంలో భాగంగా శనివారం రోజు హెల్త్ న్యూట్రిషన్‌లి అవగాహనా కార్యక్రమం కొనసాగింపు గా లిపర్వతగిరి మండలం లోని అన్ని ప్రభుత్వ పాఠశాల లోలి ఒకేసారి ఈ శనివారం ఎంపీవో శేషు ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులు 5 రకాల (అశ్వగంధ, రనపాల, తిప్పతీగా, తులసి, కలబంద) విద్యార్థుల కు అవగాహన కొరకు అవి వాడుకొనే విదంగా లిమెడిసినల్ ప్లాంట్స్‌లి పెట్టించడం జరిగింది, ఈ కార్యక్రమం లో శ్రీమతి కౌసల్య దేవి మండల ప్రత్యేకాధికారి డీసీవు శ్రీ మతి నీరజ పాల్గొని మండల అధికారులను పంచాయతీ కార్యదర్శులను అభినందించారు.

## ఈ.డి కోల్ మూమెంట్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఏరియా జిఎం ఏనుగు రాజేశ్వర్ రెడ్డి



**భూపాలపల్లి, జూలై 27 (జనంసాక్షి):** సింగరేణి సంస్థ నూతన ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించి మొదటిసారిగా భూపాలపల్లి ఏరియాకు విచ్చేసిన బి వెంకన్న జాదవ్ ఐఆర్‌టిఎస్ నీ కాకతీయ గెస్ట్ హౌస్ లో మర్యాద పూర్వకంగా కలిసిన శాలువా కప్పి మొక్కను అందించి శుభాకాంక్షలు తెలిపిన ఏరియా జీఎం ఏనుగు రాజేశ్వర్ రెడ్డి . ఈ సందర్భంగా ఈ.డి కి జిఎం అన్నీ గనులు విభాగాలకు సంబంధించిన వివరాలు అలాగే బొగ్గు ఉత్పత్తి రవాణా సంబంధించిన వివరాలు తెలియజేశారు. ఉప్పల్ కి భూపాల్ పల్లి నుంచి బొగ్గు రవాణా ఎలా అవుతుందో, ఉప్పల్ రైల్వే లైన్ లో కొన్ని సమస్యలు ఉన్నాయని ఈడి కి వివరించారు.ఈ కార్యక్రమంలో. ఎస్ ఓ టు జి ఎం కవింద్ర, కేటీకే ఓ సి2 పి ఓ శ్యాంసుందర్, వన్ గ్రూప్ ఏజెంట్ మాటూరి రవీందర్ ఏజీఎం ఐ ఈ డి. జోతి, డీజీఎం ఫైనాన్స్ రాజేశ్వర్, పర్సనల్ మేనేజర్ కావూరి మారుతి, కెటికె ఓసిటు మేనేజర్ రమాకాంత్, సెక్యూరిటీ అధికారి మురళీమోహన్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## వైభవంగా మహాసుదర్శన యాగం

- పద్మావతి ఆలయ పూర్వ వైభవానికి సమితి



**నిర్మల్ రూరల్,జూలై 27(జనంసాక్షి):** జిల్లా కేంద్రంలోని బాలాజీవాడ పద్మావతి అమ్మ వారి ఆలయంలో ఆదివారం చక్ర సహిత మహాసుదర్శన యాగం వైభవంగా నిర్వహించారు.వేద పండితులు టి.కే రామకన్నన్ ,శ్రీనివాసా చార్య,ఆలయ అర్చకులు పాంచరాత్ర, ఆగమం ప్రకారం విష్వక్సేన ఆరాధన పుణ్యహావచనం జరిపించారు.పంచసూక్త చక్ర సహిత మహాసుదర్శన యాగం క్రతువును అత్యంత సంప్రదాయంగా నిర్వహించారు.సుదర్శన యోగ ఫలితాలను భక్తులకు సవివరంగా తెలిపారు.ఆలయ వవస్థాపకులు,పోషకులు ధర్మకర్తలకు అండగా అమ్మ వారి ఆలయ పూర్వ వైభవానికి యాగ సమితిని ఏర్పాటు చేశారు.ప్రముఖ వ్యాపార వేత్త ఆమేడ శ్రీధర్ నేతృత్వంలో పద్మావతి, హరిక,రాజుల దేవి రాజశేఖర్ పతిక రమేశ్ ,గంధం సుధాకర్ లు భక్తులకు సౌకర్యాలు కల్పించారు.అనంతరం అన్న ప్రసాద వితరణ చేశారు.ప్రతి ఆది వారం ఈ యాగం వుంటుందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మ కృపకు యాగ ఫలితానికి పాత్రులు కావాలని నిర్వాహకులు కోరారు .

## గ్రామ పంచాయతీలను రెవిన్యూ గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేయాలి

- జులై 31న ఎల్ హెచ్‌పిఎస్ జనరల్ బాడీ సమావేశానికి విజయవంతం చేయాడి
- ఎల్‌హెచ్‌పి ఎస్ జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్ నాయక్

**మహబూబాబాద్ ప్రతినిధి, జులై 27 (జనంసాక్షి):** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఏంఆర్‌ఓ ఆఫీస్ సెంటర్లో లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా కమిటీ ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఎల్.హెచ్.పి.ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తేజావత్ వాసు నాయక్ జిల్లా అధ్యక్షులు బోడ రమేష్ నాయక్ లు పాల్గొని మాట్లాడుతూకేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తండాల గ్రామపంచాయతీలను రెవెన్యూ గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేయాలి, తండాల అభివృద్ధి బోర్డును ఏర్పాటు చేయాలి తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన, కులగణనలో ఎస్టి లంబాడి జనాభాను బహిర్గతం చెయ్యాలి.ఎస్టీలు సాగు చేస్తున్నా లావుణి సీలింగ్ పోడు భూములకు శాశ్వతంగా పూర్తి హక్కులతో అసెంబ్లీలో చట్టం చేసి పట్టాలు ఇవ్వాలి, రాజ్యాంగంలోని 5వ షెడ్యూల్ ద్వారా ఏజెన్సీ ప్రాంతంలో వంద శాతం రిజర్వేషన్లను రాష్ట్ర ప్రభుత్వం అమలు చెయ్యాలి, ఎస్సి ఎస్టీ ప్రైడ్ ఇండస్ట్రియల్ అండ్ కామర్స్ అనే పథకం ద్వారా గిరిజన ప్రజలకు వివిధ రకాల వాహనాలపై సబ్సిడీ ఇవ్వాలి పెండింగ్‌లో ఉన్న సబ్సిడీలను విడుదలచేయాలి,ఎస్టీల రిజర్వేషన్ లను కేంద్ర ప్రభుత్వం 7.5శాతంను పెరిగిన జనాభా దామాషా ప్రకారం 14శాతనికి పెంచాలి, ఎస్టీ గోర్ బోలి బాషను అధికారికంగా గుర్తించి కేంద్ర ప్రభుత్వం 8వ షెడ్యూల్ లో చేర్చాలనే డిమాండ్ లతో నంగారాబేరి లంబాడి హక్కుల పోరాట సమితిరాష్ట్ర స్థాయి జనరల్ బాడీ సమావేశంఈనెల 31న సామ్రాట్ కాంప్లెక్స్, శాంతిచక్ర హాల్, 4వ ఫ్లోర్ సచివాలయం పక్కన ఏజి ఆఫీస్ ఎదురుగా హైద్రాబాద్ లో జరిగే సమావేశానికి జిల్లా వ్యాప్తంగా ఎల్ హెచ్ పి ఎస్ ముఖ్య కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు భూక్య బాలాజీ నాయక్ జిల్లా యువజన అధ్యక్షుడు ధారావత్ హత్తిరామ్ నాయక్ జిల్లా కార్యదర్శి భూక్య లాల్ సింగ్ నాయక్ చక్రవర్తి నాయక్ రవీందర్ నాయక్ పాల్గొన్నారు.



## ఫోటోగ్రాఫర్‌ల ఆత్మీయ సమ్మేళనం

**ఏటూరునాగారం,జులై 27(జనంసాక్షి):** మండల కేంద్రంలోని ఎస్ఎల్ఎన్ గార్డెన్స్ లో ఏటూరునాగారం డివిజన్ ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన ఫోటోగ్రాఫర్ల ఆత్మీయ సమ్మేళనలో భాగంగా, ఉమ్మడి వరంగల్ జిల్లా కేంద్రానికి చెందిన రెడిన్ డిజిప్రెస్ హనుమకొండ వారి సౌజన్యంతో,ఫోటోగ్రఫీ వర్క్ షాప్‌ను రెడిన్ డిజీ ప్రెస్ వారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది .ఇందులో భాగంగా వెడ్డింగ్ ఫోటోగ్రఫీ మరియు నూతన టెక్నాలజీ పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది.ఈ శిక్షణ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఫోటో మరియు వీడియో గ్రాఫర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎస్ కె హుస్సేన్ ఫ్యాకల్టీని ఇచ్చారు.మారుతున్న కాలాన్ని బట్టి బిజినెస్ డెవలప్మెంట్ శిక్షణ తరగతులను ఆదిలాబాద్ జిల్లాకు చెందిన గాజుల సునీల్ కుమార్ నిర్వహించారు.ఈ వర్క్ షాప్ లో రెడిన్ డిజి ప్రెస్ వారి నూతన ఉత్పాదనలను వెడ్డింగ్ ఆల్బమ్స్,ఫోటో ఫ్రేమ్స్ డెమోను చూపించారు.మోడల్స్ పైన ఐశ్వర్య, రిషిత, శైలజ ల మీద ఫోటోగ్రాఫర్స్ కి తగు సూచనలు ఇస్తూ ఫోటోగ్రాఫర్లకు మెలుకువలను నేర్పించారు.ఈ వర్క్ షాప్‌లో ఫ్యూజీ కంపెనీవారు ఫ్యూజి కెమెరా ఫోటో షూట్ చేయడం జరిగింది.శివ జ్యోతి ఎలక్ట్రానిక్స్ వరంగల్ వారు కార్యక్రమం గురించి సంతోషాన్ని వ్యక్తపరిచారు.ఈ కార్యక్రమంలో ముందుగా ఫోటోగ్రఫీ పితామహులు లూయిస్ మండే డాగురె చిత్రపటానికి పూల మాల వేసి జ్యోతి ప్రజ్వలన చేసిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సంఘ అధ్యక్షులు ఎస్ కె హుస్సేన్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఎల్ జయ మాధురి ,ఉమ్మడి వరంగల్ జిల్లా ఫోటో వీడియో గ్రాఫర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు గాదె లింగమూర్తి, కార్యనిర్వాక అధ్యక్షులు గడదాసు సునీల్ కుమార్, ప్రధాన కార్యదర్శి పెరుమళ్ల దయాకర్, ఉపాధ్యక్షులు వడ్లకొండ శ్రీనివాస్, గుంటుక రమేష, కందికొండ శ్యామ్, సహాయ కార్యదర్శి అక్కపల్లి రాజేష్, ఏటూరునాగారం మండల అధ్యక్షుడు చిదురాల వాసుదేవ్, ప్రధాన కార్యదర్శి బట్టు గోపి,కోశాధికారి లోటపెటల సర్వేశ్వరరావు ఏటూరునాగారం, మంగపేట, గోవిందరావుపేట, తాడువాయి, కన్నాయిగూడెం, వాజేడు, వెంకటాపురం మండలాలకు చెందిన మండలాల పిఎస్టీలు 200 మంది వీడియోగ్రాఫర్లు పాల్గొన్నారు.



## ప్రజాసేవయే నా లక్ష్యం

- కోడూరు శివకుమార్ గౌడ్



**బచ్చన్నపేట జూలై 27 (జనంసాక్షి):** గత కొన్ని సంవత్సరాలుగా జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని కొన్నే గ్రామానికి చెందిన ప్రజాసేవయే లక్ష్యంగా పెట్టుకున్న కోడూరు శివకుమార్ గౌడ్ గ్రామంలో ఎవరికి ఆపద వచ్చినా ఆర్థిక సహాయం చేసి ఆదుకోవడంలో ముందుంటాడు. సేవలో భాగంగా కొన్నే గ్రామానికి చెందిన మేకల రమేష్ అనారోగ్యంతో నీలిమ ఆసుపత్రిలో చేరగా విషయం తెలుసుకొని ఆస్పత్రికి వెళ్లి రమేష్ ను మరియు అతని కుటుంబ సభ్యులను పరామర్శించి ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని వారి కుటుంబానికి నేను ఉన్నానని భరోసా కల్పించి మనో ధైర్యం చెప్పి వైద్య ఖర్చులకు 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించాడు కూలి పని చేసుకుంటూ జీవనం గడుపుతున్న రమేష్‌కు ఆర్థిక సాయం అందించినందుకు శివకుమార్‌కు రమేష్ అతని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. అతని వెంట కూరామ్ రాములు.పిట్టల కేశవులు. పట్నం శెట్టి సిద్దిరాజా. కూరామ్ మహేష్ పాల్గొన్నారు.

## పేదల సొంతింటి కల నెరవేర్చడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి



**బచ్చన్నపేట జూలై 27 (జనంసాక్షి):** ఎన్నో ఏళ్లుగా పేద ప్రజలు కలకంటున్న సొంతింటి కలను నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని కొడవటూరు గ్రామానికి చెందిన నీల కనకరాజు కవితలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా భూమి పూజ చేసి ముగ్గు పోసిన అనంతరం లబ్ధిదారులు కనకరాజు కవితలు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న మా సొంతింటి కల నెరవేరినందుకు చాలా సంతోషంగా ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి సహకరించిన మండల అధ్యక్షులు నూకల బాల్ రెడ్డికి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు మల్లం శ్రీనివాస్ గౌడ్.ప్రధాన కార్యదర్శి పాకాల చిరంజీవి. సిద్దేశ్వర స్వామి దేవస్థాన డైరెక్టర్ నిమ్మ కరుణాకర్ రెడ్డి. నీల రమేష్. నీల కనకరాజు, ఇమ్మడి నరేష్, భువనగిరి శంకరయ్య ,మేక రవి మిన్నలాపురం సిద్ధులు. ఎండి ఇర్ఫాన్ ,మిన్నెలాపురం అజయ్, పాల్గొన్నారు.

# ఎన్‌ఎఫ్‌హెచ్‌సి ఫౌండేషన్‌కు కలాం వింగ్స్ ఆఫ్ ఫైర్-2025 అవార్డు పురస్కారం

• **ఫౌండేషన్ వ్యవస్థాపకులు సైంటిస్ట్ మోహన్ నాయక్**

**మహబూబాబాద్ ప్రతినిధి, జులై 27 (జనంసాక్షి):** డాఎపిజె అబ్దుల్ కలాం స్మారక కార్యక్రమం యువతలో చైతన్యం రేపే దిశగా అనే విషయంతో జీవించదగిన భూమిని నిర్మిద్దాం అనే థీమ్‌ను ఆధారంగా తీసుకొని, జూలై 27, 2025న రాష్ట్ర స్థాయి పోటీలలో విజేతలైన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేయడంతో పాటు సామాజిక సేవలలో విశేషంగా పనిచేస్తున్న వారికి కలాం వింగ్స్ ఆఫ్ ఫైర్ పురస్కారాలు అందజేయడం జరిగింది,ఈ సందర్భంగా ఎన్‌ఎఫ్‌హెచ్‌సి ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి జయకృష్ణ మాట్లాడుతూ భూమిని అందరూ జీవించదగిన స్థితికి తీసుకురావాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. విద్యార్థులకు విద్యా మార్గదర్శకత్వంతో పాటు ఉచితంగా సలహాలు అందించబోతున్నట్లు తెలిపారు, భూమి భవిష్యత్ తరాల కోసం జీవించదగిన ప్రదేశంగా ఉండేలా ప్రతి మనిషి కృషి చేయాల్సిన అవసరం ఉందని వారు అన్నారు. ఎన్‌ఎఫ్ ాచ్‌సి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు శాస్త్రవేత్త మోహన్ మాట్లాడుతూ విజ్ఞానంతో యువతను మార్గనిర్దేశనం చేయడం, అవకాశాలు కల్పించడం ద్వారా సమాజాన్ని మెరుగుపరచాలనే లక్ష్యంతో ఎన్‌ఎఫ్‌హెచ్‌సి ఫౌండేషన్ పనిచేస్తుందని



అన్నారు, కార్యక్రమా లీడ్ ఫౌండేషన్ గ్లోబల్, ఆరోగ్య మిత్ర, లైబర్టీ ఫౌండేషన్ ఆర్గనైజ్ ఎన్‌ఎఫ్‌హెచ్‌సి ఫౌండేషన్, బాల వికాస, రోటరీ మరియు ఇతర స్వచ్ఛంద సంస్థలు, విద్యా సంస్థల సహకారంతో విజయవం తంగా నిర్వహించామన్నారు విద్యార్థులు నిరుద్యోగ యువత, విద్యా ఉద్యోగ మార్గదర్శకత్వం కోసం ఎన్‌ఎఫ్‌హెచ్‌సి ఫౌండేషన్ వాట్సాప్ నెంబరు 78927 82387 నంబర్‌లకు సంప్రదించలని వారు కోరారు.

# సొంతింటి కలను సాకారం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

• **కడియం యువసేన అధ్యక్షుడు సమ్మయ్య**

**స్టేషన్ ఘన్పూర్, జూలై 27 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్రం లో పేదవాడి సొంతింటి కలను కాంగ్రెస్ ప్రభుత్వం సాకారం చేసిందని కాంగ్రెస్ పార్టీ కడియంయువసేన గ్రామఅధ్యక్షుడు, సోషల్ మీడియా గ్రామ ఇంచార్జి భాస్కుల సమ్మయ్య అన్నారు. మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదేశాల మేరకు స్టేషన్ ఘన్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని చాగల్ లో ఇందిరమ్మ కమిటీ ఆధ్వర్యంలో చేపూరి అపర్ణ, మట్టెవాడ రమకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్లుకు భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా బాస్కుల సమ్మయ్య మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమ మేలక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుం దని అన్నారు.ముఖ్యమంత్రి రేవం త్ రెడ్డి నాయక త్వంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి నియోజకవర్గా న్ని అన్ని విధాల అభివృద్ధి చేయడం జరుగుతుం దన్నారు. ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశారని, ఇంకా ఎవరైనా రాని వారు ఉంటే రెండో విడతలో వారికి కూడా వస్తా యని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల విషయంలో ఎవరికి డబ్బులు ఇవ్వరాదని ఎవరైనా డబ్బులు అడుగుతే ఎమ్మెల్యే కడియం



శ్రీహరి దృష్టికి తీసు కెళ్లాలని అన్నారు. ఇండ్లు మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డికి, ఎమ్మెల్యే కడియం శ్రీహరికి, ఎంపీ కావ్యకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ పార్టీ కడియం యువసేన గ్రామ అధ్యక్షుడు, సోషల్ మీడియా ఇంచార్జ్ భాస్కుల సమ్మయ్య, యువజన కాంగ్రెస్ నాయకులు చేపూరి రాజశేఖర్, చేపూరి గణేష్, గాలి కొమురయ్య, అశోక్ ,రాజేష్, సురేష్, దయాకర్,బిక్షపతి, అశోక్ పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పరిశీలించిన మండల నాయకులు

**పర్వతగిరి జూలై, 27 (జనంసాక్షి):** పర్వతగిరి మండలంలోని బట్టు తండా ఎస్జీ తండా గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనులను పరిశీలిస్తున్న మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ నుండి ఇచ్చిన మాట నిలుపుని దిశగా మా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని శ్రీనివాస్ నాయక్ తెలిపారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో మా నాయకుడు శాసనసభ్యులు నాగరాజు నాయకత్వంలో ప్రజల వద్దకే సంక్షేమ పథకాలు అనే నినాదంతో మా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రజా ప్రభుత్వంలో అమలవుతున్న ప్రజా సంక్షేమ పథకాలు ప్రజల వివరించుకుంటూ ప్రతి అరుణ్‌కి ప్రజాపాలనలో సంక్షేమ పథకాలు వచ్చే విధంగా మా నాయకులు గ్రామంలో కృషి చేస్తున్నారని శ్రీనివాస్ నాయక్ తెలిపారు ఇందిరమ్మ గృహాలు రేషన్ కార్డులు ఉచిత బస్సు 10 లక్షల పైచిలుకు ఆరోగ్య శ్రీ సేవలు చదువుకున్న యువతీ యువకుల కోసం రాజీవ యూనికాస్ ద్వారా ఎన్నో సంక్షేమ పథకాలు అందిస్తున్నాయి ప్రజా ప్రభుత్వాన్ని ఈ ప్రజలు ఆశ్రయిస్తున్నారని రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరేస్తామని శ్రీనివాస్ నాయక్ తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షులు దేవేందర్ రావు మాట్లాడుతూ ఇది ప్రజల ప్రభుత్వం ఇది ప్రజా ప్రభుత్వమని మా నాయకుడు శాసనసభ్యులు నాగరాజు సారథ్యంలో ఈ మండలంలోని భారీ ఎత్తున సంక్షేమ పథకాలు తీసుకొచ్చి ఒకపక్క పార్టీ అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తూ వివిధ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండే మా నాయకుడు కేఆర్ నాగరాజుని దేవేందర్ రావు గారు ఉన్నారు దళారీ వ్యవస్థ లేకుండా ప్రతి అరుణ్కి సంక్షేమ పథకాలు అందే విధంగా మేమందరం కలిసి పనిచేస్తున్నామని దేవేందర్ అన్నారు గతంలో పాలించిన ప్రభుత్వాలు ఈ ప్రాంత ప్రజల కోసం గానీ ఈ ప్రాంత అభివృద్ధి కోసం గానీ ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల కోసం గానీ ఏమాత్రం పని చేయలేదని కేవలం వారి సంక్షేమ కోసమే గులాబీ కండువా వేసుకున్న కార్యకర్తలకు పనిచేశారు తప్ప ఎవరు చేయలేదని మా ప్రజా ప్రభుత్వంలో పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నామని దేవేందర్ రావు అన్నారు ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సువర్ణ ఎస్సీ సెల్ మండల నాయకులు మాసాని యాకూబ్ ఎస్టీ సెల్ అధ్యక్షులు భాస్కర్ నాయక్ గ్రామ శాఖ అధ్యక్షులు బట్టు గణేష్ గుగులతండ అధ్యక్షుడు చందు నాయక్ తూర్పు తండ అధ్యక్షుడు యుగంధర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు విడుదల కృష్ణ సీనియర్ నాయకులు రాజశేఖర్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘ అధ్యక్షులు సొసైటీ డైరెక్టర్ చంపుల నాయక్ వివిధ హోదాలో పనిచేస్తున్న కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు గ్రామ శాఖ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# నేరాల నియంత్రణకు కాలనిలో సిసి కేమేరాల ఏర్పాటు చేసుకోవాలి

• **ఏస్సై సాంబమూర్తి**

**భూపాలపల్లి, జూలై 27 (జనంసాక్షి):** భూపాలపల్లి పట్టణం లోనీ మంజు నగర్ లోని హైటెక్ కాలనిలో కమిటీ అధ్యక్షుడు క్యాతం సతీష్ కుమార్, ప్రధాన కార్యదర్శి బొమ్మకంటి పవన్ కుమార్ ఆధ్వర్యంలో కాలనిలో మొదటి సమావేశం ఏర్పాటు చేసుకోని కాలనీ ప్రధానమైన సమస్యలపైన చర్చించడం జరిగింది.ఈ సమావేశానికి భూపాలపల్లి సిఐ నరేష్ ఆదేశాల మేరకు ఎస్సై సాంబమూర్తి హాజరై కాలనీలలో నేరాలు నియంత్రించాలంటే సీసీ కెమెరాలు



తప్పకుండా అవసరమని, సీసీ కెమెరాలు ఉంటే నేరస్తులు నేరం చేయడానికి భయపడతారని, 24 గంటలు సీసీ కెమెరాలు నిఘా నేత్రంగా పనిచేస్తాయని,కాలనీవాసులందరూ ప్రధాన కూడలి వద్ద ,జంక్షన్ వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఎస్సై కాలని వాసులను కోరడం జరిగింది.కాలనీ వాసుల అందరి సమక్షంలో కాలని అధ్యక్షుడు క్యాతం సతీష్ కుమార్, ప్రధాన కార్యదర్శి బొమ్మకంటి పవన్ కుమార్ సీసీ కెమెరాలు కాలనిలో ఏర్పాటు చేసుకుంటా మని ఎస్సై కి హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాలని వాసులు పసునూటి సుమన్,చల్ల రవిందర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, కోమురయ్య, సురేష్ ,శశికాంత్,జితేందర్, గోపతి రాజు, దీపక్‌లు పాల్గొన్నారు.

# గోవిందాపూర్ బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడిగా నర్ర రాజు ఎన్నిక



**శాయంపేట, జూలై 27 (జనంసాక్షి):** శాయంపేట మండలంలోని గోవిందాపూర్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగినదని మండల పార్టీ అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి తెలిపారు.గ్రామకమిటీ అధ్యక్షులుగా: నర్ర రాజు,ప్రధాన కార్యదర్శిగా బూర సత్యనారాయణ,బీసీ సెల్అధ్యక్షునిగాబొడ్డు సంతోష్ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది అని తెలిపారు.ఈ సందర్భంగా గ్రామ అధ్యక్షు డిగా ఎన్నికైన నర్ర రాజు మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన గండ్ర దంపతులకు, ఎంపీపీ తిరుపతి రెడ్డికి, మండల నాయకులకు, గ్రామ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల సోషల్ మీడియా కన్వీనర్ దాసి శ్రావణ్ కుమార్, మండల కోఆప్షన్ సభ్యులు ఎండి. మొహిబుద్దీన్, కొప్పుల గ్రామ శాఖ అధ్యక్షులు మేకల వెంకటేశ్వర్ల, అమ్మ అశోక్, మామిడి శంకర్, గోవిందా పూర్ ముఖ్య నాయకులు సావుల్ల కిష్టయ్య, చింతనిప్పుల భద్రయ్య, ఆకుల లక్ష్మణ్, ఆకుతోట సాంబయ్య, ఆకుతోట రవి, లింగదారి రాజేశ్వరరావు, పాల్గొన్నారు.

# ఆయిల్‌పామ్ మొక్కలు పీకారని ఫిర్యాదు



**రేగొండ జూలై 27(జనంసాక్షి):** తన భూమిలో ఉన్న అయిల్ పామ్ మొక్కలు పికేసారని రైతూ ఫిర్యాదు చేసిన సంఘటన మండల కేంద్రంలో ఆదివారం చోటు చేసుకుంది. రైతు భాస్కర్ల రాజు ఫిర్యాదులో పేర్కొన్న వివరాలు ఈ విధంగా ఉన్నాయి. రేగొండ శివారులోని తనకు మూడు ఎకరాల ఆయిల్ పామ్ ఉంది. కాగా శనివారం అన్నారపు మల్లారెడ్డి, పోలాడి దేవేందర్ రెడ్డి, లావణ్య అనే వ్యక్తులు నేను లేని సమయంలో 35మొక్కలు పికేయడం జరిగింది. కావున నా మొక్కలు పీకేసి నష్టం చేసిన వారి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. రైతు ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేసి నిందితుల పై చర్యలు తీసుకుంటామని ఎస్సై సందీప్ కుమార్ తెలిపారు.

## మావోయిస్టుల వారోత్సవాల నేపథ్యంలో విస్తృత తనిఖీలు

• **ఎస్సై ఈ వెంకటేష్**



**ఏటూరునాగారం-కన్నాయిగూడెం, జులై 27(జనంసాక్షి):** మావోయిస్టు వారోత్సవాల నేపథ్యంలో కన్నాయిగూడెం ఎస్ఐ ఈ వెంకటేష్ ఆద్వర్యంలో గుట్టల గంగారం, తూపాకుల గుడెం బ్యారేజి వద్ద పోలీసులు విస్తృతంగా తనిఖీ చేసారు.ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతి వాహనాన్ని తనిఖీ చేస్తూ, అలాగే గ్రామాల్లో ఎవరైనా అనుమానాస్పదంగా తిరుగుతున్నా పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ముఖ్యంగా జిల్లా సరిహద్దు, అటవీ సమీప ప్రాంతాలపై గట్టి నిఘా ఏర్పాటు చేసి, మారుమూల గ్రామాల్లో విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నామని, ఈ నెల ఇరవై ఎనిమిది నుండి ఆగష్టు మూడవ తారీఖు వరకు మావోయిస్టుల సంస్మరణ వారోత్సవాలు జరుపుకుంటున్న నేపథ్యంలో అప్రమత్తమైన పోలీసులు ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా, తనిఖీలను ముమ్మరం చేశారు. చత్తీస్‌గఢ్ నుండి కన్నాయిగూడెం వచ్చిపోయే వాహనాలను తనిఖీ చేసి అనుమానాస్పద వ్యక్తులను విచారించి వదిలేశారు. మండలంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహించామని ఎస్సై వెంకటేష్ తెలిపారు.

# పెద్దపులి దాడిలో లేగ దూడ మృతి

**కాసిపేట, జూలై 27, (జనంసాక్షి):** కాసిపేట మండలంలోని ధర్మరావుపేట సెక్షన్ పరిధిలో వెంకటాపూర్ బీట్ రొట్టెపల్లి అటవీ శివారు ప్రాంతంలో ఆదివారం మధ్యాహ్నం మేతకు వెళ్లిన పశువులపై పెద్దపులి దాడిలో గోండు గూడ కి చెందిన కురిసేంగ అచ్యుత్ రావు యొక్క లేగదూడను చంపివేసిందని బెల్లంపల్లి అటవీ క్షేత్రాధికారి పూర్ణచందర్ తెలిపారు. బాధితుడికి నష్టపరిహారం త్వరలోనే చెల్లిస్తామని అటవీ ప్రాంతంలోకి పశువుల కాపరులు సమీప పంట చేనులో పనికి వెళ్లేవారు అప్రమత్తంగా ఉండాలని పెద్దపులికి సంబంధించిన ఆనవాళ్లు కనిపించినచో అటవీ శాఖ వారికి వెంటనే సమాచారం ఇవ్వాలని కోరారు సమీప గ్రామాలలో దప్పు చాటింపును వేయించడం జరిగిందని తెలిపారు.

# మంత్రి శ్రీధర్ బాబు కలిసిన కాటారం నూతన మార్కెట్ కమిటీ పాలకవర్గం



**కాటారం జూలై 28 (జనం సాక్షి) :** మండల ఏఎంసీ చైర్ పర్సన్ పంతకాని తిరుమల మరియు డైరెక్టర్ల బృందం రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా నిన్నటి రోజు నియామక ఉత్తర్వులు అందుకున్నారు, ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు రైతులకు న్యాయం జరిగేలా చూడాలని నూతన కమిటీని ఆదేశించారు. తమ పట్ల నమ్మకంతో పదవులు కేటాయించిన మంత్రివర్యులకు నూతన పాలకవర్గం కృతజ్ఞతలు తెలిపారు . జిల్లా గ్రంధాలయ చైర్మన్ కోట రాజబాబు ఏఎంసీ చైర్మన్ తిరుమల సమ్మయ్య మరియు డైరెక్టర్లు మంత్రి పూలబోకే మరియు శాలువాతో సత్కరించారు.



## రాజ్ గొండ్ సేవా సమితిరాష్ట్ర అధ్యక్షునికి సన్మానం

**నెరడిగొండ జూలై27(జనంసాక్షి) :** రాజ్ గోండ్ సేవా సమితి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా ఎంపికైన సోయం బాపురావు ఆదివారం రోజున ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోనీ ఎస్టీయూ భవన్ లో ప్రమాణ స్వీకారం చేస్తున్న మాజీ పార్లమెంట్ సభ్యులు అదిలాబాద్ సోయం బాపురావ్ కి ఘనంగా సన్మానించి,హార్దిక శుభాకాంక్షలు బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ తెలిపారు. సన్మాన కార్యక్రమంలో రాజకీయ పార్టీ నేతలు సీనియర్ నాయకులు హాజరయ్యారు.

## తెలంగాణ రాష్ట్ర న్యాయమూర్తుల అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా కాసమల సాయి కిరణ్



**లక్షెట్టిపేట జూలై 27 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర న్యాయమూర్తుల అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ స్థానిక మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టు జూనియర్ సివిల్ జడ్జి కాసమల సాయి కిరణ్ ఎన్నికైనట్లు తెలిపారు. ఆదివారం హైద్రాబాద్ లోని సిటీ సివిల్ కోర్టులో చీఫ్ ఎలక్షన్ ఆఫీసర్ ఎస్. శశిధర్ రెడ్డి నిర్వహించిన 2025-26 సంవత్సరం ఎన్నికల పోటీలో పాల్గొని విజయం సాధించినట్లు తెలిపారు. ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఎన్నికైన జడ్జిని పలువురు అభినందిస్తున్నారు.

## బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం

### కాంగ్రేస్ పార్టీ మాజీ సర్పంచ్ విలాస్ రావు

మహదేవపూర్:జూలై 27 (జనంసాక్షి). అంబటిపల్లి గ్రామానికి చెందిన బాధిత కుటుంబాలను పరామర్శించి వారికి అంబటిపల్లి మాజీ సర్పంచ్ విలాస్ రావు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ ఎర్రవెల్లి విలాస్ రావు మాట్లాడుతూ . బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని రాష్ట్ర ఐటి శాఖామంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, శ్రీపాదట్రస్ట్ చైర్మన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనుబాబు, నేతృత్వంలో ఆదివారం రోజున అంబటిపల్లి గ్రామానికి చెందిన పుట్ట రాజయ్య, రాజనాల స్వామి, ఆర్కా ధర్మక్క , ఇటీవలే మృతిచెందగా వారి మూడు కుటుంబాలకు ఒక్కొక్కరికి 5 ,వేల చొప్పున 15వేల ఆర్థిక సహాయం అందించినట్లు ఎరవెల్లి విలాస్ రావు తెలిపారు.

## సీఎం రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేదిలేదు



**రామకృష్ణాపూర్, జులై 27 (జనంసాక్షి):** రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన హుజూరాబాద్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి నాలుక కోస్తామని రామకృష్ణాపూర్ కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు, మాజీ కౌన్సిలర్ పార్వతి విజయ హెచ్చరించారు. రామకృష్ణాపూర్ ఎక్స్ రోడ్డు వద్ద నాయకురాలు పార్వతి విజయ ఆధ్వర్యంలో కౌశిక్ రెడ్డి దిష్టి బొమ్మను ఆదివారం దహనం చేసి మాట్లాడారు. గత పదేండ్ల బిఆర్ఎస్ పాలనలో జరగని అభివృద్ధి గెలిచిన రెండేళ్లలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన అభివృద్ధిని చూసి ఓర్వలేకనే బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు అసత్య ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్ర అభివృద్ధిలో సహకరించాల్సిందిపోయి బ్లాక్ మెయిల్ చేసి గెలిచిన కౌశిక్ రెడ్డి నీ స్థాయిని మరిచి ఇష్టారీతిన మాట్లాడితే మహిళా లోకమే తరిమి కొట్టే పరిస్థితి వస్తుందని ఘాటుగా బుద్ధి చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకురాలు రాంటెంకి విజయ్, లక్ష్మీ, పద్మ, కల్పన, విజయలక్ష్మి, సీత,రాజేశ్వరి, శారద తదితరులు పాల్గొన్నారు.

# చికిత్స పొందుతూ ఒకరి మృతి...

చెన్నారావుపేట, జూలై 27 (జనం సాక్షి): ఆత్మహత్యాయత్నం చేసుకున్న ఒకరు చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన మండలంలోని అక్కల్ చెడ గ్రామంలో ఆదివారం వెలుగులోకి వచ్చింది. ఇదే గ్రామానికి చెందిన మాలోతు హనుమ (60) తన భార్య భద్రమ్మ ఇంట్లో రొట్టె చేయలేదని తిట్టాడు. దీంతో ఇద్దరు ఒకరినొకరు తిట్టుకున్నారు. మనస్థాపానికి గురై పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసుకున్నాడు. కుటుంబ సభ్యులు గమనించి చికిత్స నిమిత్తం నర్సంపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. ఎంజీఎం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి కుమారుడు మాలోతు రాజ్ కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు చెన్నారావుపేట ఎస్సై రాజేష్ రెడ్డి తెలిపారు.



## మత్తడి పోస్తున్న మగ్దుంపురం ఊర చెరువు...!

**చెన్నారావుపేట, జూలై 27 (జనం సాక్షి):** మండలంలోని మగ్దుంపురం గ్రామ శివారులోని ఊర చెరువు మత్తడి పోసింది. గత వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు చెరువులోకి వరద నీరు భారీగా చేరడంతో నీటితో నిండి నిండుకుండను తలపించింది. ఆదివారం ఉదయం ఊర చెరువు మత్తడి పోసింది. దీంతో రైతులు ఈ ఏడాది పంటలకు డోకా లేదని ఆనందం వ్యక్తం చేశారు.

## వైభవంగా శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారి వార్షికోత్సవం



**ఖానాపూర్ జూలై 27 (జనం సాక్షి) :** శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారి నాలుగవ వార్షికోత్సవాన్ని వైభవో పేతంగా నిర్వహించారు. ఆదివారం భక్తిశ్రద్ధలతో భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఆలయ అర్చకులు ఈశ్వర చారి ప్రత్యేక పూజలు చేసి భక్తులకు ఆశీర్వచనాలు చేశారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ గావించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు మౌలిక సదుపాయాలు కల్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ రాజన్న, కావలి సంతోష్, కల్వకుంట్ల నారాయణ, సిరిపురపు నాగరాజు, కడిగుంట్ల నరసింహులు, కోమటిపల్లి భీమన్న, బాపన్న, రాజు, నాగరాజు, మేసు రాజేశ్వర్, ఘంటసాల గంగాధర్, మదిర సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

### అందజేసిన బీఆర్ఎస్ మండల అధ్యక్షులు వేం వెంకట కృష్ణారెడ్డి..

**మహబూబాబాద్ ప్రతినిధి, గూడూరు, జులై 27 (జనం సాక్షి):** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలంలోని కోబల్ తండ బిఆర్ఎస్ పార్టీ గ్రామ కార్యదర్శి బానోత్ బాలు నాయక్ ప్రమాదవశాత్తు వాగులో పడి మృతి చెందగా వారి పార్థవ దేహాన్ని పూలమాలతో నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 5000 రూపాయల ఆర్థిక సహాయం అందజేసి మృతుడి కుటుంబానికి పరామర్శించి అధైర్యపడవద్దని బిఆర్ఎస్ పార్టీ మృతుడి కుటుంబానికి అండగా ఉంటుందని వారు అన్నారు, ఈ కార్యక్రమంలో గూడూరు మాజీ వైస్ ఎంపీపీ ఆరే వీరన్న బిఆర్ఎస్ టౌన్ అధ్యక్షులు చిదురు వెంకన్న మండల మాజి కో ఆప్షన్స్ సభ్యులు రహీం పాషా భూక్య సురేష్ నాయక్ సంపంగి రాములు గ్రామ పార్టీ నాయకులు నాగరాజు మాజీ ఎంపిటిసి భాస్కర్ తదితరులు ఉన్నారు.

## విద్యుద్ఘాతంతో పాడి గేదె మృతి



**నర్సంపేట జులై 27 (జనం సాక్షి) :** విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో పాడిగేదె మృతి చెందినట్లు బాధితులు ముక్కెర సాగర్ ఆవేదన వ్యక్తం చేశారు. నల్లబెల్లి మండలంలోని గొల్ల పల్లి గ్రామానికి చెందిన ముక్కెర సాగర్ కి చెందిన పాడిగేదె ఆదివారం విద్యుత్ షాక్ తో మృతి చెందింది. అధికారుల తీరుపై బాధితుడు సాగర్ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వారిపై చర్యలు తీసుకుని న్యాయం చేయాలని కోరుతున్నారు.

# లిక్కర్ స్కామ్ రాణి వీరనారిని తాకడం సిగ్గుచేటు

- రాణి రుద్రమదేవి విగ్రహానికి పూలమాల వేస్తే కవిత పాపాలు పోతాయా
- విగ్రహం వద్దకు కవిత వచ్చి ముక్కు నేలకు రాయాలి
- బిజెపి జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్
- రుద్రమ దేవి విగ్రహానికి క్షీరాభిషేకం



**వరంగల్ ఎంజీఎం, జూలై 27(జనంసాక్షి):** లిక్కర్ స్కామ్‌లో కూరుకుపోయిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తెలంగాణ వీరనారి రాణి రుద్రమదేవి విగ్రహానికి పూలమాల చేయడం తెలంగాణ సమాజానికే అవమానమని బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ ధ్వజమె త్తారు. ఆదివారం పోచమ్మ మైదాన్ లోని రాణి రుద్రమదేవి విగ్రహానికి రవికుమార్ క్షీరాభిషేకం చేశారు. వరంగల్ జిల్లా మహిళా మోర్చా, యువజ న మోర్చా ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.ప్రజల కోసం పసిపాపను నడుముకు కట్టుకొని యుద్ధరంగంలో కదం తొక్కిన రుద్రమదేవికి లిక్కర్ వ్యాపారం చేస్తూ కోట్లు గడించిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పూలమాల వేయడం పెద్ద అపచారమని ఆరోపించారు. ఆమె విగ్రహం వద్దకు వచ్చినంత మాత్రాన కవిత చేసిన పాపాలు పోతాయి అనుకోవడం సిగ్గుచేటని మండిప డ్డారు. లిక్కర్ స్కామ్‌లో జైలుకు సైతం వెళ్లిన కవిత రాణి రుద్రమదేవి విగ్రహం వద్దకు వచ్చి ముక్కు నేలకు రాసి క్షమించమని కోరాలని డిమాండ్ చేశారు. ఆమె విగ్రహాన్ని తాకడం వీరనారిని అవమానించినట్టేనని గంట రవికుమార్ ధ్వజమెత్తారు. అందుకే మహిళ, యువ మోర్చా ఆధ్వర్యంలో రుద్రమదేవి విగ్రహానికి క్షీరాభిషేకం చేసినట్టు స్పష్టం చేశారు.అవినీతి అక్ర మాల్లో కూరుకుపోయిన కల్వకుంట్ల కుటుంబం మహనీయులు, అమరవీరుల విగ్రహాలను తాకే అర్హత లేదని రవికుమార్ ఆరోపించారు. రాబోయే స్థానిక సంస్థల్లో లబ్ధి పొందేందుకే కవిత ఈ డ్రామాలు చేస్తోందని విమర్శించారు. వారు ఎన్ని కుయుక్తులు చేసిన ప్రజలు కవితను ఆమే కుటుంబాన్ని నమ్మే పరిస్థితి లేదన్నారు. స్థానిక సంస్థల ఎన్నిక కోసమే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబం కొత్త గ్రామాలకు తెర లేపిందని ఆరోపిం చారు. ఎమ్మెల్సీ కవిత ఎమ్మెల్యే కేటీఆర్ పైకి కొట్టుకుంటూ తిట్టుకుం టూ కనిపించినా లోపల వారంతా ఒకటేనని విమర్శించారు. ఫోన్ టాపింగ్ కెసిఆర్, కేటీఆర్‌లు జైలుకు వెళ్లడం ఖాయమని అలాగే లిక్కర్ స్కాంలో కవిత కూడా జైలుకు వెళు తుందని చెప్పారు. వారి అవినీతిని కప్పిపుచ్చుకోవడానికే ప్రజల మధ్యలో ఉంటున్నట్టు నాటకాలు ఆడుతున్నట్టు విమర్శించారు.

# పెద్దవంగర లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార ఘనంగా వేడుకలు

- లయన్ క్లబ్ సేవలు మరువలేనివి
- ఝాన్సీ రెడ్డి



**పెద్దవంగర జులై 27(జనంసాక్షి):** లయన్స్ క్లబ్ మండల నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం ఘనంగా వేడుకలు ఆదివారం మండలంలోని సాయి గార్డెన్‌లో లయన్స్ క్లబ్ మండల శాఖ ఆధ్వర్యంలో మూడవ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ కాంగ్రెస్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి, పాల్గొని నూతన కమిటీ సభ్యులను అభినందించారు.ఈ సందర్భంగా లయన్ తంగెళ్లపల్లి మల్లికార్జున చారి అధ్యక్షుడిగా, లయన్ రాపోలు శ్రీనివాస్ కార్యదర్శిగా, లయన్ యడవెల్లి మధుసూదన్ రెడ్డి కోశాధికారిగా ప్రమాణ స్వీకారం చేశారు. నూతన కమిటీకి చెందిన ఇతర సభ్యులు కూడా బాధ్యతలు స్వీకరించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఝాన్సి రాజేందర్ రెడ్డి, నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలుపుతూ శాలువాలతో వారిని ఘనంగా సన్మానించారు. తరువాత వారు మాట్లాడుతూ. లయన్స్ క్లబ్‌లు గతంలో ఎన్నో ప్రజా సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించి గొప్ప సేవా ధ్యేయాన్ని చాటాయి. నూతన కమిటీ సైతం అదే బాటలో నడుచు కుంటూ ప్రజలకు ఉపయుక్తమైన సేవా కార్యక్రమాలు చేపడతారని ఆశిస్తు న్నాను.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ చంద్రశేఖర్ ఆర్య, సుధాకర్ రెడ్డి, లక్ష్మి నరసింహారావు, శారద, వెంకన్న, కిరణ్ కుమార్, ఎదునూరి శ్రీనివాస్, ముత్తినేని శ్రీనివాస్, ఎర్ర వెంకన్న ,ఏదునూరి రేణుక నవీన్, అనపురం రవి, సుభాష్ చంద్రబోస్, ఉషయ్య, శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్, రంగు మురళి, పొడిశెట్టి సైదులు, సతీష్, వేణు,రవి లయన్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పళ్ళ రాజేశ్వర్ రెడ్డిని కలిసిన బిఆర్ఎస్ మండల నాయకులు



**స్టేషన్ ఘన్పూర్, జూలై 27 (జనంసాక్షి):** జనగామ ఎమ్మెల్యే పళ్ల రాజేశ్వర్ రెడ్డి ఇటీవలా ప్రమాదవశాత్తు కాలుజారి కింద పడి చికిత్స అనంతరం హైదరాబాద్‌లోని వారి నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న పళ్ళ రాజేశ్వర్ రెడ్డి ని స్టేషన్ ఘనపూర్ బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్ గౌడ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ మండలనాయకులు పరామర్శించారు.అనంతరం మండలఆర్గనైజర్ ఒగ్గు రాజు జన్మదినసందర్భం గా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఘన పూర్ మున్సిపాలిటీ కన్వీనర్‌గా ఎన్నికైన కనకం గణేష్‌ని అభినందించి శుభాకాంక్షలు తెలియజే శారు.ఇటీవలే మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్‌కి కుమారుడు జన్మించగా వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఘనపూర్‌లో ప్రస్తుత రాజకీయ పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. కచ్చితంగా సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఘనపూర్‌లో ఉప ఎన్నికలు వస్తాయని, డాక్టర్ తాటికొండ రాజయ్యని గెలిపించుకోవాలని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వ మోసపూరిత హామీలను, వాళ్ళ ఇస్తా అని మోసం చేసిన హామీలని ప్రజలకి వివరించి గులాబీ జెండా ఎగరవేయాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మాచర్ల గణేష్ గౌడ్, సర్పంచుల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు తాటికొండ సురేష్ కుమార్, మున్సిపాలిటీ కన్వీనర్ కనకం గణేష్,ఇనుగాల నరసింహారెడ్డి,అక్కిరెడ్డిఅగారెడ్డి, గుండె మల్లేష్,ఒగ్గు రాజు,కోల అనిల్ కర్ణాకర్ రెడ్డి,మహేందర్ రెడ్డి,ఎండి అన్వర్ పాషా,సలీం, శివారెడ్డి, పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పల్లా స్ఫూర్తితో అన్నదానం



**బచ్చన్నపేట జూలై 27 (జనంసాక్షి):** జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి నియోజకవర్గ ప్రజలకు చేస్తున్న సేవలను స్ఫూర్తిగా తీసుకొని మండలంలోని కేశిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఎమ్మెల్యే వీరాభిమాని ఇమ్మడి జితేందర్ రెడ్డి ఆదివారం హైదరాబాదులోనీ ,షేక్పేట్‌లో జరుగుతున్న బాక్సింగ్ పోటీల్లో భాగంగా తెలంగాణ అన్ని జిల్లాల నుంచి వచ్చిన బాక్సర్లకు, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# భాస్కర్ మృతి పట్ల సంతాపం తెలిపిన కొత్తపల్లి ప్రజలు

**స్టేషన్ ఘన్పూర్, జూలై 27 (జనంసాక్షి):** మండలంలోని కొత్తపల్లిగ్రామంలో గీతా కార్మికుడు మోడం భాస్కర్ గౌడ్ ఇటీవల అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందు తూ మృతి చెందడం జరిగింది. అనారోగ్యంతో ఉన్న భాస్కర్ త్వరగా కోలుకోవాలని కొత్తపెల్లిగ్రామానికి చెందిన కొందరు దాతలు 29 వేల వరకు తమ వంతు సహాయం అందించినప్పటికీ భాస్కర్ మృతి చెందాడని తెలుసుకుని బాధపడ్డారు. ఆయన మృతి పట్ల సంతాపంతెలిపి కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో దాతలు ఏదునూరి యాదగిరి, మారబోయిన రాజు, యాకూబ్ భాష, కనకం శ్రీనివాస్, చిక్కుడు గణేష్,చిదురాల శ్రీధర్, పులిగిల్ల రాహుల్, మంద రాజేష్ రెడ్డి, వెలకంటి శివకుమార్, గంగుల వెంకట్ రెడ్డి, చిక్కుడు శ్రీని వాస్, అంగడి సమ్మయ్య, మారబోయిన రజినీ కాంత్,అంగడి రవి,బూరు రాజశేఖర్ గౌడ్,రొయ్యా ల వెంకటేష్, మారబోయిన రాజు, బోనపెల్లి కరు ణాకర్ రెడ్డి, పోనోజ్ కేదార్, గంగుల మనోరంజన్ రెడ్డి, మారబోయిన దశరథ్, సంగి బాలరాజు, ముక్కెర మధుకర్ యాదవ్, రంగు సందీప్ గౌడ్, రంగు యాదగిరి గౌడ్, రొయ్యల సంపత్, రంగు రమేష్, నర్మదా మేడం, వెలకంటి మహేష్, చల్లో జ్ రమణచారి,చుంచు రాజకుమార్, గండి రాజు, పులిగిల్ల సాంబరాజు తోచిన సహాయం అందజేసారు.

## ఆర్థికసాయం అందజేసిన

# మాజీ వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి



**స్టేషన్ ఘన్పూర్, జూలై 27 (జనంసాక్షి):** మండలంలోని తాటికొండగ్రామంలో గతకొద్దిరోజుల క్రితం మావురపు ఎల్లమ్మ మృతి చెందడం జరిగింది. విషయం తెలుసు కున్న స్టేషన్ ఘనపూర్ మాజీ వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి ఆదివారం రోజున మృతురాలి కుటుంబ సభ్యులను పరామ ర్శించి, వారికి 5 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ మారపాక రాములు, పండుగ కనక య్య, పర్శ రాజ ,చాడ కొమురయ్య ,వేల్పుల ఐలయ్య, పాల కుర్తి నాగరాజు,తాటికొండ సంపత్, బలిజ రాజు,దామెర శ్రీను, బొల్లం నాగరాజు మేక ల అనిల్ ,పులి రవి, కాసర్ల తిరుమలేష్, మృతురాలి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన తీన్మార్ మల్లన్న టీం



**చిట్యాల జులై 27 (జనంసాక్షి):** మండలంలో పలు కుటుంబాలను తీన్మార్ మల్లన్న టీం జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ ఆదివారం పరామర్శించారు. మండల కేంద్రానికి చెందినఆంధ్రజ్యోతి రిపోర్టర్ ఆకుల హరీష్ సతీమణి లత కాలు ఆపరేషన్ జరగగా ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు. అలాగే కోడెల రాజయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా 11వ రోజు కార్యక్రమంలో పాల్గొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో తీన్మార్ మల్లన్న టీం అనుమాల శ్రీనివాస్, ప్రణీత్ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన

- మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**పెద్దవంగర జులై 27(జనంసాక్షి):** మండలంలో గంట్లకుంట్ల గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ కుటుంబ సభ్యుల లోని బండి సోమలక్ష్మి ముక్కవుల సంతోష్ గుంటల అమృత ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శిం చి ఓదార్చన రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వారి వెంట మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, వెనుక దాసుల రామచంద్రయ్య శర్మ, యాదగిరిరావు, శ్రీరామ్ సుధీర్, శ్రీరామ్ సంజయ్, గ్రామ నాయకులు ఉన్నారు.